www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 14 సెప్టెంబర్ 2025

ఆదిత్యలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతికలపై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ ఆలోచనల రూపకల్పన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అనువర్తనాల అభివృద్ధి, పద్ధతులను వివరించారు. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్, వృత్తి అవకాశాలను మెరుగు పరుస్తాయని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి.శ్రీనివాస్ ప్రో. వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ ఎస్. రమాశ్రీ అన్నారు.

విభజనపై వీడని చిక్కు..

- జిల్లాల పునర్విభజనపై ప్రజల్లో చర్చ
- నివేదిక ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం
- గడువు దాటినా పర్యటించని కమిటీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాల పునర్విభజలో మార్పులు, చేర్పులు సరిహద్దు సమస్యపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ నేటికీ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవటంపై అసలు కమిటీ ఉన్నట్టా.. లేనట్టా అనే చర్చ జిల్లా వాసుల్లో మొదలైంది. పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన గత ప్రభుత్వం చేసిన జిల్లాల పునర్విభజనతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతామంటూ టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం విదితమే. అధికారంలోకి వచ్చిన ఏడాదికి ఎట్టకేలకు కేబినెట్ సమావేశంలో చర్చించారు. మంత్రులతో కమిటీ వేయడంతో పాటు నెల రోజులలో నివేదిక ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ ప్రయోజనాల కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చింది. జిల్లాల పేర్లు మార్చేందుకు సన్నాహాలు చేస్తోంది. రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ సరిహద్దుల మార్పుల అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గత నెల 7న జిఒ 1378 జారీ చేశారు. అయితే నెల రోజులు దాటినా ప్రజల నుంచి వినతులను స్వీకరించేందుకు ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

జిల్లాల పునర్విభజనతో సమస్యలు ఉత్పన్నం

మండపేట తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరానికి 35 కిలోమీటర్ల దూరం. దీంతో ఆ నియోజకవర్గాన్ని సైతం తూర్పు గోదావరి జిల్లాలో కలపాలన్న డిమాండ్ ముందు నుంచీ ఉంది. దీనిపై గతంలో ఆందోళనలు సైతం చేపట్టారు. అనపర్తి నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. కేవలం పెదపూడి మండలం మాత్రం కాకినాడ జిల్లా పరిధిలోకి వస్తుంది. పెదపూడి మండలాన్ని తూర్పు గోదావరిలో కలుపుతారా, లేక అనపర్తి నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలుపుతారా, ఉంచేస్తారా అన్న సందిగ్ధం నెలకొంది. గోపాలపురం నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లా పరిధిలోకి వస్తుంది. ద్వారకాతిరుమల మండలం మాత్రం ఏలూరు జిల్లా పరిధిలో ఉంది. ఒకే నియోజకర్గంలో రెండు జిల్లాల పరిపాలన అంశాలు నెల కొంటున్నాయి. గోకవరం మండలం రెవెన్యూ డివిజన్ పరిధిలో తూర్పు గోదావరి జిల్లాలో భాగంగా ఉంది. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అక్కడి ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రంపచోడవరం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలో కలవనుందని తెలుస్తోంది. కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులకు రాజకీయంగా అనుకూలంగా ఉండేలా మార్గదర్శకాలు రూపొందించేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.



గడువు దాటినా పర్యటించని కమిటీ

జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ గడువు తేదీ దాటినా జిల్లాలో పర్యటించలేదు. మంత్రుల కమిటీలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బిసి నేతలు జనార్ధనరెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వినతులు ఇచ్చారని, వాటిపై సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని గత నెలలో వెల్లడించారు. అగస్టు 29, 30వ తేదీల్లో మంత్రులు రెండు బృందాలుగా విడిపోయి జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ నాటికి వినతుల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. నివేదికను సిఎం చంద్రబాబుకు అందించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ చివరి నాటికి సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ సరిహద్దులు మాత్రమే మార్చనున్నారు. నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులు చేయడం లేదని వెల్లడించారు. కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి 150 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయని. వాటిపై తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సంఘం నాయకులు టి.ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్

'బకాయి వేతనాలు విడుదల చేయాలి'

ప్రజాశక్తి - కరప

ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం కరప గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పని చేసిన వారాలకు డబ్బులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఒక్కొక్కరికి 9 నుంచి 10 వారాల కూలి డబ్బులు రావాల్సివుందని, పని చేసి 3 నెలలు గడిచినా వేతనాలు ఇవ్వలేదని కూలీలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో 15 రోజులకే వేతనాలు ఇవ్వాలనే నిబంధనం ఉందన్నారు. అయినా పాలకులు అమలు చేయడం లేదన్నారు. చేసిన పనులకు మూడు నెలలు అయినా ఇప్పటికీ వేతనాలు ఇవ్వకపోవడం అంటే కూలీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి బకాయి వేతనాలు మొత్తం వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఉపాధి కూలీలు, నాయకులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోయూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని చేబ్రోలు సొసైటీకి శనివారం యూరియా లోడు రావడంతో రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. యూరియా కోసం రైతులు ఒకరిపై ఒకరు పోటీపడి కూపన్ల కోసం ఎగబడ్డారు. తోపులాట మధ్య పోలీసు బందోబస్తు పెట్టి కొద్ది మందికి కూపన్లు మంజూరు చేశారు. కూటన్లు అందుకున్న రైతులకు యూరియాను సరఫరా చేశారు. అయితే కొద్దిమందికే కూపన్లు ఇవ్వడంతో ఆగ్రహించిన రైతులు చేబ్రోలు మెయిన్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఎస్ఐ ఎన్.రామ కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దని కోరారు. వచ్చే లోడుకు సంబంధించి కూపన్లు ఇప్పిస్తామని వ్యవసాయ శాఖ ఎడి పి.స్వాతి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యులు ఉలవకాయల నాగ లోవరాజు మాట్లాడుతూ ఉదయం నుంచి రైతులు యూరియా కోసం సొసైటీ వద్ద బార్లు తీరితే సొసైటీ అధికారులు కొంతమందికే కూపన్లు ఇచ్చి మిగిలిన వారికి యూరియా లేదని చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఓరిగంటి ప్రసాదరావు, ఓరిగంటి మణికంఠ, నూజివీడు సూర్య, ఓరిగంటి చక్రం, తదితర రైతులు పాల్గొన్నారు.

రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

తీర ప్రాంతంలో అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా శనివారం మధ్యాహ్నం పర్యటించారు. అలల తాకిడి ఎక్కువగా ఉన్న కొత్తపట్నం సమీపంలో ఆమె పర్యటించి కోతకు గురౌతున్న ప్రాంతాలపై ఆరా తీశారు. కొత్తపట్నం సమీపంలో ఉన్న పాఠశాలను ఆమె పరిశీలించారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్‌లో ధ్వంసం అయిన బీచ్ రోడ్డు పరిశీలించారు. గ్రామ ప్రజలతో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో కరెంటు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నామని, రాత్రి సమయంలో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని గ్రామస్తులు ఆమెకు వివరించారు. తక్షణమే విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. అలల తాకిడి కారణంగా కొత్తపట్నం వాసులకు రేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, తహాశీల్దార్ చిన్నారావు, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

మహిళల రక్షణకు పోరాడుదాం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మహిళల రక్షణ కోసం పోరాడుదామని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా 11వ మహాసభ స్థానిక యుటిఎఫ్ హోంలో జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా మాజీ అధ్యక్షులు వి.కుమారి జండాను ఆవిష్కరించారు. ఐద్వా నాయకులు, అమరులు మానికొండ సూర్యవతి, కుడిపూడి రాఘవమ్మ, వాసంశెట్టి మాతాజీ చిత్రపటాలకు ఐద్వా నాయకులు రొంగల సుబ్బలక్ష్మి, ఎస్.కళావతి, వి.కుమారి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్.కళావతి, డి.నాగ వెంకటలక్ష్మి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పటిష్ట చట్టాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ మహిళలపై దాడులు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. చిన్నారుల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నా అఘాయిత్యాలు ఆగడం లేదన్నారు. ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న మహిళలపై హింసను ప్రభుత్వ యంత్రాంగం అరికట్టలేకపోతుందని ఆరోపించారు. ప్రభుత్వం నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. అక్టోబర్ 13 నుంచి 15 వరకు రాష్ట్ర ఐద్వా మహాసభలు అనంతపురం జిల్లాలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలో మహిళలపై హింస అరికట్టాలని, మద్యం నియంత్రణ చేయాలని, డ్వాక్రా మహిళల సమస్యపై, శ్రామిక మహిళల సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు దేవి, సోని పాల్గొని సౌహార్ద సందేశాలు ఇచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా జి.భూలక్ష్మి, కె.వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక కో ఆప్షన్‌తో, ఐదుగురు ఆఫీస్ బేరర్స్, మరో పదిమంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటలక్ష్మి, కె.మణి, జి.సునీత, జి.దుర్గాదేవి, లక్ష్మి, లోవ, విమల, పద్మావతి, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న ఐద్వా నాయకులు

అఖిల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - కాకినాడ

అఖిల్ జూనియర్ కాలేజ్ అండ్ మెడికల్ అకాడమీలో శనివారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ ఆంధ్ర సూర్యనారాయణ విద్యార్థులు సరికొత్త ఆలోచన విధానంతో సృజనాత్మకతతో టెక్నికల్ కోర్సులను ఎంపిక చేసుకోవాలన్నారు సమాజంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, వాటికి అనుగుణంగా విద్యను అభ్యసించాలని అన్నారు. తద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోగల్గుతారని వివరించారు. అకాడమీ డైరెక్టర్ ఎ.గంగాధర వరప్రసాద్ మాట్లాడుతూ అఖిల్ జూనియర్ కాలేజ్ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించిందన్నారు. మెడికల్ రంగంలో తిరిగి లేని కళాశాలగా గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డేలో విద్యార్థులు, అధ్యాపకులు

పి4 ద్వారా ఆర్థిక వనరులు

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రభుత్వం తీసుకొచ్చిన పి4 విధానం ద్వారా ఆర్థిక వనరులను సమకూరుస్తానని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో 24 మంది చిరు వ్యాపారులు జ్యోతుల నెహ్రు పేరుతో ఇటీవల షాపులు నిర్మించుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వ్యాపారులు స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎతోపాటు, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చిరువ్యాపారులు ఐక్యతగా దుకాణాలను నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, గెద్దాడ సత్యవేణి, పీల మహేష్, సాంబత్తుల చంద్రశేఖర్, కింతాడ రాజు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ జ్యోతులను సత్కరిస్తున్న చిరువ్యాపారులు

లాభాల్లోకి తీసుకొచ్చేలా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి)ను లాభాల్లోకి తెచ్చేందుకు కృషి చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం మంత్రి మనోహర్ బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంకు చాలా నష్టాల్లో ఉందని, దానిని లాభాల్లో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలన్నారు. సహకార రంగంలో ఎంతో అనుభవం ఉన్న బాబుకు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టామని చెప్పారు. బ్యాంకుకు లాభాల్లోకి తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. బ్యాంక్ అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయి సహకారం అందించి లాభాల బాటలో పట్టించేలా కృషి చేస్తానని చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ బ్యాంకును లాభాల బాటలో తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు వేగుళ్ల లీలాకృష్ణ, తుమ్మలపల్లి రమేష్, వరుపుల తమ్మయ్యబాబు, సంగిశెట్టి అశోక్, తలాటం సత్య, మర్రెడ్డి శ్రీనివాస్, చల్లా లక్ష్మీ, బ్యాంక్ డిజిఎం ఎం.శ్రీధర్‌చౌదరి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి మనోహర్‌కు స్వాగతం పలుకుతున్న తుమ్మల రామస్వామి

నేడు ఉచిత నేత్ర శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని గణపతి నగరంలో ఉన్న చిన్నమంద చర్చిలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు చర్చి నిర్వాహకులు డాక్టర్ ఎం.రాజేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెయింట్ పుష్ప చారిటబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగర్వాల్ కంటి ఆసుపత్రి, సుభద్ర ఐ కేర్ సెంటర్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్లను తక్కువ ధరకు అందించనున్నట్టు చెప్పారు. అలాగే అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో బిపి, షుగర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధర్మకర్తల మండలి నియామకం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా మొయిళ్ల సంధ్య, వెంకటమహేష్, చిట్టూరి వీరవెంకటదుర్గా శివబాబు, జట్లా రాంబాబు, లక్కోజు రామకృష్ణ, వడ్డాది తలుపులమ్మ, ఎం.దుర్గ, రాకుర్తి వెంకటలక్ష్మి, పెంటా ఏసుకుమారి, ఎర్రవరపు భూలోకేశ్వరరావు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు నియమితులయ్యారని ఆయన తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి ఆ నలుగురే కారణం

ప్రజాశక్తి - శంఖవరం

తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి నలుగురు వ్యక్తులు కారణమని అన్నవరం దేవస్థానం పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్య పాల్పడిన వెంకటేశ్వరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై పలు ఊహాగానాలు వ్యాప్తిం చెందాయి. ఈ నేపథ్యంలోనే బాధితుడు వెంకటేశ్వరరావు మీడియాతో శనివారం మాట్లాడాడు. తాను 2025లో కొంత భూమిని కొన్నానని తెలిపారు. అయితే అది ప్రభుత్వ భూమి అని తెలుసుకొని మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై గతంలో తొండింగి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అయితే పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాను మనస్తాపం చెంది ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పారు. దేవస్థానం వ్రత పురుహితుడు నాగపట్ల సీతారాం, బోడపాటి బాబురావు, లేఖరి శ్రీను, సాయి వ్యక్తులు ఆ భూమిని రూ.25 లక్షలకు అమ్మారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

ఎంఎల్ఎను కలిసిన మత్స్యకార సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గొల్లలగుంట మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం సభ్యులు శనివారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు ఎంఎల్ఎను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలరాజు మురళీరాజు, రాయుడు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



దాండేవుంది చూపిద్దాంసార్... మనం దొంగదెబ్బకొట్టేది..లాబ్ టెస్టులు సిటీస్కానింగ్‌లు...ఎండోస్కోప్లులు బయాప్సీలువగైరా...వాటిమీదకదా.....

అధ్యాపకులతో విద్యార్థులు

ముగిసిన ఎనేబుల్‌మెంట్ కార్యక్రమం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో స్టూడెంట్ ఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డుకి చెందిన ఐశ్వర్యరాజీవ్, పృథ్వీ, బెంగళూరుకు చెందిన ఆదిశేఖర్ ఆన్‌లైన్‌లో రిసోర్స్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. 3 రోజుల పాటు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ప్రాథమిక అంశాలపై విద్యార్థి ఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ టి.సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సిలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రొ. వైస్ ఛాన్సిలర్లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఎ.రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి.రాజేష్, కోఆర్డినేటర్ జి.లక్ష్మీకాంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని ధర్మవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆకుల వీరబాబును ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయాన్ని అందజేశారు. శనివారం ధర్మవరంలో పర్యటించిన ఆయన వీరబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. వీరబాబుకి ధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వల బాబులు, నానిపల్లి చంటి, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ముదునూరి

అంకంరెడ్డి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ములగపూడి మాజీ సర్పంచ్ అంకంరెడ్డి సూర్యనారాయణ కుమారుడు రామకృష్ణ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు శనివారం పరామర్శించారు. రామకృష్ణ మృతికి గల కారణాలను ఆయన తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు, జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న గిరిబాబు

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

అమలాపురం రోడ్డులో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ చంటి తెలిపారు. మృతురాలు రోడ్డు దాటుచున్న సమయంలో ఏదైనా వాహనము ఢీకొట్టి ఉండవచ్చునని, ఆమె వయస్సు 25 నుంచి 30 ఏళ్ల ఉండవచ్చునని ఎస్ఐ తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం శనివారం ఉదయం కొమర్రాజులంక వంతెన వద్ద రావులపాలెం నుంచి అమలాపురం రోడ్డులో గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో ఉంది. దీంతో అటుగా వెళుతున్న వ్యక్తులు108కి ఫోన్ చేశారు. ఆమెను అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అక్కడ అప్పటికే ఆమె చనిపోయినట్లు వచ్చిన ఆసుపత్రి ఇంటిమేషన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రావుల పాలెం ఎస్ఐ చంటి తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి –కొవ్వూరు

గోదావరి రైల్వే స్టేషన్– కొవ్వూరు మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. ఆదివారం ఉదయం ఏదైనా రైలు నుంచి జారి పడటం లేదా ఇతర కారణాల చేత మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. మతుని వద్ద ఏ విధమైన ఆధారాలు లభ్యం కాలేదని ఆయన తెలిపారు. మతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి మాచురికి తరలించినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో శుక్రవారం రాత్రి విద్యాదాఘాతంతో బాదంపూడి ప్రవీణ్ (19) మృతి చెందాడు. గంగవరం మండలం నెల్లిపూడికి చెందిన ప్రవీణ్, యర్నగూడెంలో చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి నీటి కోసం పక్కింటి వద్ద మోటార్ కలెక్షన్ ఇస్తుండగా విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళుతుండగా మృతి చెందాడు. ఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీకొని వ్యక్తి మరణం

ప్రజాశక్తి-కడియం

మురమండ గ్రామ శివాలయం వద్ద రోడ్డు మీద వెళుతుండగా గ్రామానికి చెందిన ఉలుసు నారాయణరావు (65)ను శుక్రవారం రాత్రి ఒక బైకు బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అంబులెన్సులో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన మురమండ గ్రామానికి చెందిన మందపల్లి నరేంద్రను అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ ఘటనతో మురమండ గ్రామస్తులు భారీ సంఖ్యలో కడియం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. గ్రామంలో యువకులు బైకులను అత్యంత వేగంగా నడుపుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎంఎల్ఎ దృష్టికి దుళ్ల సమస్యలు

ప్రజాశక్తి -కడియం

మండలంలోని దుళ్ల గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకువెళ్ళినట్లు గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తెలిపారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశంతో పాటు, గతంలో కూడా పలుమార్లు ఎంఎల్ఎతో గ్రామానికి సంబంధించి పలు సమస్యలపై మాట్లాడినట్టు ఆయన తెలిపారు. బిసి కాలనీలో ఇళ్లమీద నుంచి ఉన్న 11 కెవి విద్యుత్ లైను తొలగించాలని, ఎస్‌సి పేటలో నిర్మించిన డ్రైనేజీకి సంబంధించి అవుట్‌లెట్ సమస్య కారణంగా రోడ్డుమీద నీరు నిల్వ ఉండి, దోమలు వ్యాప్తి చెందడంతో, పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని, వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు.

హామీలు విస్మరించడం తగదు

ప్రజాశక్తి - నిడదవోలు

ఆటో కార్మికులకు ఇచ్చిన ఐదు ఎన్నికల హామీలలో వాహన మిత్రను మాత్రమే ప్రకటించి మిగిలిన వాటిని విస్మరించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగదని రైల్వే ఆటో యూనియన్ నాయకుడు గెడ్డం రవీంద్రబాబు అన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అధికారానికి వచ్చి 16 నెలల తర్వాత ఇప్పుడు కేవలం వాహనమిత్రను మాత్రమే దసరాకి ఇస్తానని ప్రకటించడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు.

తామెళ్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

కడియంకు చెందిన వ్యాపారవేత్త తామెళ్ల వెంకటేశ్వరరావు మానవతా సేవలు అభినందనీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావు, ఆదిమూలం సాయిబాబా, కళ్యాణం సూరిబాబు, కొత్తూరి బాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాపిరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం సంస్మరణ సభలో వెంకటేశ్వరరావు 25 మంది పారిశుధ్య కార్మికులకు భోజనాలు పెట్టి వస్త్రదానం చేశారు. కొత్తూరు కృష్ణ, చిలుకూరి నాగేశ్వరరావు, అన్నందేవుల చినబాబు, తామెళ్ళ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి నాట్య విపంచి పురస్కారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగికి చెందిన చిన్నారి గ్రంధి రత్నసాయి జస్విక నాట్యవిపంచి పురస్కారం అందుకున్నట్టు తల్లిదండ్రులు గ్రంధి సుబ్రహ్మణ్యం, కీర్తి తెలిపారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో నటరాజ నాట్య కళా కేంద్రం, శ్రీశ్రీ కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 12వ జాతీయ స్థాయి నృత్య సంగీత పోటీలు పురస్కార ప్రదానోత్సవం–2025లో భాగంగా పురస్కారాన్ని ఆమె సాధించినట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

చాగల్లుకు చెందిన సన్‌రైజ్ మెలియరిజం ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ శనివారం నిడదవోలులోని సమిశ్రగూడెంలోని పేద విద్యార్థులకు స్టేషనరీ సామానులు అందజేశారు. పేద పిల్లల చదువులకు అవసరమైన సాయం అందించడమే ఈ సంస్థ ముఖ్యమైన లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ప్రెసిడెంట్ వి.వంశీ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ అక్రమ్ అలీ ఖాన్, ట్రెజరీ ఆనంద్, అడ్మినిస్ట్రేటర్ వి.సతీష్, సెక్రటరీ డి.సురేంద్ర, రవితేజ, మారిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చినుకు...వణుకు

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అల్పపీడన ద్రోణి ఫలితంగా కురుస్తున్న వర్షాలు అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అధిక వర్షాల కారణంగా రబీ సీజన్‌లో అప్పటికే రెండు సార్లు నార్లు పాడైపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా కురుస్తున్న వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. పంట కల్లాల ఆధునికీకరణ, మురుగు కాల్వల పూడిక తీత చేపట్టకపోవటంతో విస్తారిత వర్షాలకే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటపొలాల్లో నీరు నిలిచిపోతున్నాయి. మరోవైపు ఇప్పటికే యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఊహించని విధంగా సాగు విస్తీర్ణం తగ్గిపోయినట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో 50 వేల ఎకరాల్లో నాట్లే పడలేదు. అమలాపురం, కాకినాడ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించక పోవటం, ప్రభుత్వం కొనుగోలు చేసినా సకాలంలో నగదు చెల్లించకపోవటం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారటం రైతులో క్రమంగా ఆసక్తి తగ్గుముఖం పడుతోంది. తాజాగా ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన ప్రకటనపైనా రైతులలో భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతి సీజన్‌లోనూ ధాన్యం దిగుబడిలో 50 శాతం కొనుగోలు చేయటం లేదని, లక్ష్యంలో అధిక భాగం మెట్ట ప్రాంతానికే పరిమితం కావటంతో డెల్టా రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. పాలక ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే జిల్లాలో ప్రతి సీజన్ లోనూ సాగు విస్తీర్ణం తగ్గే ప్రమాదం లేకపోలేదని రైతులు రైతు సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

రక్షక భటులకే రక్షణ కరువు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలు కట్టు తప్పుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. రాజమహేంద్రవరంలో జరిగిన ఘటన దర్పణం పడుతోంది. అర్ధరాత్రి మద్యం సేవిస్తున్న వారిని మందలించిన ఓ కానిస్టేబుల్‌పైనే సదరు తాగుబోతులు వీరంగం వేయటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోవటం పోలీస్‌బాస్ ప్రతిష్టను నిలబెట్టింది. అదే విధంగా నల్లజర్ల రిసార్ట్‌లో అశ్లీల నృత్యాలు, రాజమహేంద్రవరంలో ఓ కేరీడ్ కాంట్రాక్టరు హనీట్రాప్ చేసిన ఘటనల్లో రాజకీయ పెద్దల హస్తం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా సెటిల్‌మెంట్లు, దందాలకు కొదవే లేకుండా పోతుంది. గతంలో ప్రతి నెలా రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సిల్లింగ్ ఇచ్చేవారని ప్రస్తుతం ఆ దాఖలాలే లేకపోవటంతో పెచ్చరిల్లిపోతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు నూతన విధానాలకు తెరలేపారు. బహిరంగ ప్రదేశాలల్లో గంజాయి, మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకునేందుకు తీసుకొచ్చిన డ్రోన్ నిఘా ఆశాజనక ఫలితాలను ఇస్తోంది. వందల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరింత నిఘా పెంచాల్సిన అవసరాన్ని గుర్తించి ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రహసనంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

పౌరసరఫరాల శాఖలో రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను జోడించి అందుబాటులోకి తీసుకొచ్చిన స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రహసనంలా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులలో పేర్లు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించిన విషయం విధితమే. కొత్త కార్డులకు వివాహ ధృవీకరణ పత్రాలు కోరటంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావటంతో ఎట్టకేలకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దరఖాస్తుల ప్రక్రియ నుంచే మొదలైన ఇబ్బందులు కార్డులలో పేర్లు నమోదులోనూ కొనసాగాయి. కార్డులలో పేర్లు నమోదు, జిల్లాల పేర్లు నమోదు తప్పుల తడకగా రావటంతో లబ్ధిదారులలోనూ ఆందోళన నెలకొంది. ఇవి సరిచేయించుకోవటం కోసం సచివాలయాల వద్దకు క్యూ కడుతున్నారు. మరోవైపు పంపిణీలోనూ బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. గడిచిన నెల రోజులలో కేవలం 50 శాతానికి మించి పంపిణీకి నోచుకోలేదు. స్మార్ట్ కార్డులను తొలుత రేషన్ డిపోల్లో పంపిణీ చేసిన విషయం విధితమే. అక్కడ సరఫరాకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉండటంతో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవటం విస్మయానికి గురి చేస్తోంది. స్మార్ట్ కార్డులలో నమోదైన పేర్లలో తప్పులను సరిదిద్దటంతో పాటు సకాలంలో పంపిణీ చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

శాంతించిన గోదావరి

గత వారం కంటిమీద కునుకు లేకుండా చేసిన గోదావరి ఈ వారంలో శాంతించింది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా గత వారంలో గోదావరి రెండుసార్లు వరద పోటెత్తిన విషయం విదితమే. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం గడిపారు. ప్రస్తుత వరద తగ్గుముఖం పట్టడంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు అల్పపీడన ద్రోణి ఫలితంగా సముద్ర తీర ప్రాంతాల్లో ఎగసి పడుతున్న అలలు తీర ప్రాంత వాసులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. దీనిపై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

సదస్సులో మాట్లాడుతున్న రిలయన్స్ సంస్థ ప్రతినిధి నాగేశ్వరరావు

రిలయన్స్ స్కాలర్‌షిప్‌లపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

కళాశాల విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న స్కాలర్‌షిప్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం స్థానిక మహారాణి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ బి.నాగేశ్వరరావు మాట్లాడారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి ఏడాది రూ.50 వేలు చొప్పున మూడేళ్లపాటు రూ.1.50 లక్షలు స్కాలర్‌షిప్‌గా అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయన్నారు. మెరిట్, రాత పరీక్ష ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో అధ్యాపకులు డి.గంగాధరుడు, ఎస్ మనీషా, వీరబాబు, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

కబ్జా నుంచి భూములను కాపాడాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జి.వేమవరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి తమ భూములను కాపాడాలని తహశీల్దార్ పి.త్రినాధరావుకు పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు గండి సత్యనారాయణ, పుణ్యమంతుల కృష్ణమూర్తి, గండి అనిల్, జి.సూర్యకళ తదితరులు మాట్లాడారు. కొంతమంది అమాయక రైతులను మోసం చేసి, నకిలీ దస్తావేజులు సృష్టించి గ్రామంలోని కొందరు వ్యక్తులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక ఎపిఐఐసి కాలనీలోని అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధి బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాల గౌరీ మాట్లాడుతూ సమాజహితం కోసం పని చేయడం కర్తవ్యంగా భావించి ప్రతినెల ప్రాణాంతక వ్యాధి బాధితులకు నిత్యావసరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అనే సద్భావంతో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు చేస్తున్న సేవలు హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యురాలు మోహినికుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్, డాక్టర్ శిరీష, శ్రీవాణి, బుద్ధరాజు సత్యనారాయణరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్‌నాయుడు, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

బాధితులకు సరుకులు అందజేస్తున్న నిర్వాహకులు

వల్లభునికి రూ.2.93 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి వివిధ రూపాల్లో రూ.2.93 లక్షలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్లు ద్వారా రూ.1,86,020, అన్నదాన విరాళాల ద్వారా రూ.77,347, కేశఖండన ద్వారా రూ.8,600, తులాభారం ద్వారా రూ.450, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.21,405 వెరసి రూ.2,93,822 ఆదాయం సమకూరిందన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు అవమానం తగదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

రేషన్ స్మార్ట్ కార్డులపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరును మార్చి తూర్పు గోదావరి జిల్లా పేరుతో పంపిణీ చేయడం అంబేద్కర్‌ను అవమానించడమేనని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు అన్నారు. జిల్లాలో పంపిణీకి సిద్ధమైన స్మార్ట్ కార్డుల్లో కొన్నింటిపై అంబేద్కర్ పేరు మార్చి ముద్రించడం దారుణమన్నారు. తక్షణమే కార్డులపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరును ముద్రించాలని డిమాండ్ చేశారు.

పెద్దాపురం లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి చంద్రమౌళేశ్వరి

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

పెద్దాపురం కోర్టు సముదాయం వద్ద శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 256 కేసులు పరిష్కారం అయ్యాయని 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళేశ్వరి తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ల నిర్వహణకు 3 బెంచ్ లు ఏర్పాటు చేశామన్నారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళేశ్వరి అధ్యక్షులుగా, అడ్వకేట్ ఎస్.మురళీశ్రీనివాస్ సభ్యులుగా, 2 వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీపదైవకృప అధ్యక్షులుగా, అడ్వకేట్ బివి.పద్మాసణి సభ్యులుగా,3 వ బెంచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవిరత్నకుమారి అధ్యక్షులుగా, అడ్వకేట్ పి.చిన్నచంటి సభ్యులుగా వ్యవహరించారు. కక్షిదారులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంచినీరు, ఆహారం అందజేశారు. పిఠాపురం కోర్టు హాల్లో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. ఒక బెంచ్‌కు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి అధ్యక్షులుగా వ్యవహరించారు. మరో బెంచ్‌కి సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, మరో బెంచ్‌కి జూనియర్ అదనపు సివిల్ జడ్జి ఎం.విజయరామేశ్వరి అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ లోక్ అదాలత్‌లో 122 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజారావు, జిల్లా కోర్టుల ఎపిపి బత్తిన లక్ష్మణదొర, న్యాయవాదులు ఎస్ఎం.అలీ, ఐఎ.పాషా, ఎం.సత్యవాణిశ్రీ, డి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

15న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 15వ తేదీను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ డి.శ్రీలలిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

రోడ్డు వేశారు.. బెర్మ్ములు మరిచారు..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

సిసి రోడ్డు ఏర్పాటు చేసి ఇరువైపులా బెర్మ్ములు వేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉప్పాడ పంచాయతీ పరిధిలోని ఎస్‌సి పేటకు వెళ్లేందుకు ఇటీవల సిసి రోడ్డును నిర్మించారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ బెర్మ్ములు వేయాల్సివుంది. అయితే సిసి రోడ్డుకు బెర్మ్ములు వేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ రోడ్డులో రాత్రి పూట వెళ్లాలంటే ద్విచక్రవాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసి రోడ్డుకు ఇరువైపులా బెర్మ్ములు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

బెర్మ్ములు లేకుండా ఉన్న రోడ్డు

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శనివారం స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ భూమి పూజ చేశారు. మెట్టకూరు, గణపతి నగర్, కనకాలపేట, గిరియంపేట, గోపాల్ నగర్, గ్రామాల్లో రూ.1.16 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. త్వరలో ఆది ద్రావిడ నిధులతోనూ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గత రెండేళ్ల నుంచి పనులు ప్రారంభం అవ్వకుండా ఒక రాజకీయ నాయకుని అండ చూసుకొని ఒక అధికారి అడ్డుకున్నారన్నారు. ప్రస్తుత పరిపాలన అధికారి అంకిత్‌కుమార్ చొరవతో పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి అంకిత్‌కుమార్, ప్రజా పనుల శాఖ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నూతన కమిటీ శనివారం ఎంపిక అయింది. బిసి గర్ల్స్ హాస్టల్‌లో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా చిన్ని, కో కన్వీనర్‌లుగా అమృత, లలిత, తేజశ్రీ జిల్లా కమిటీ సభ్యులుగా భువనేశ్వరి, భవాని, బిందు, సుప్రియ ఎంపికయ్యారు. నూతన కమిటీ ఎన్నికకు స్టేట్ గర్ల్స్ కన్వీనర్ సిహెచ్.పావని పాల్గొని మాట్లాడారు. మూడేళ్ల పాప నుంచి 60 ఏళ్ల వద్ధురాలి వరకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అత్యాచారాలను అరికట్టాలంటే మహిళా చట్టాలను పటిష్టంగా ఆమలు చేయాలన్నారు. అశ్లీల చిత్రాలను బ్యాన్ చేయాలన్నారు. నూతన విద్యా విధానం వల్ల అమ్మాయిలు చాలామంది చదువుకు దూరమయ్యారన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాల మీద అందరూ అవగాహన తెచ్చుకోవాలన్నారు. అమ్మాయిలకు శానిటరీ ల్యాప్కిన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమ్మాయిల హాస్టల్‌కి సొంత బిల్డింగ్ కల్పించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని అన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ గరల్స్ కమిటీకి ఎన్నికైన ప్రతినిధులు

ముద్రగడను కలిసిన మాజీ ఎంఎల్ఎ చంటిబాబు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలో శనివారం మాజీ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు కలిశారు. అనారోగ్యానికి గురై ఇటీవల తన స్వగృహానికి వచ్చిన ముద్రగడ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను చంటిబాబు కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గణేశుల రాంబాబు, దోమాల గంగాధర్, బండారు రాజా, ఇళ్ల అప్పారావు కాపు, కంచి లక్ష్మణ్‌దొర పాల్గొన్నారు.

ముద్రగడతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ చంటిబాబు

ఆటో కార్మికులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-గోకవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు తన ఫౌండేషన్ అండగా ఉంటుందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలంలో ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 25 కేజీల బియ్యం ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికులు రోజువారీ ఆదాయం కోల్పోయి ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మానవతా దృక్పథంతో తన నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. మండలంలో సుమారు 500 మందికి, ఇతర మండలాలతో కలిపి మొత్తం 1700 మందికి పైగా కార్మికులకు బియ్యం పంపిణీ చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు. కేవలం బియ్యం పంపిణీకే పరిమితం కాక, భవిష్యత్తులో ఆటో కార్మికులందరికీ ఫౌండేషన్ తరఫున గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆటో యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రకటన

ది.13-09-2025వ తేదీన ఉదయం 11.00లకు రాజమండ్రి కోటిపల్లి బస్టాండు నందు మాకు రాజమండ్రిలో **R.S.No.412, 480,** లో గల భూములకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు రాజమండ్రి రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడినది.**03-10-2002, ద.నెం. 4553/ 2005, 31-10-2011 ద.నెం.365/ BK 3/2011** గల **వీలునామా, ది.30-10-2002 ద.నెం.5394/2002 ది.30-10-2002 ద.నెం.4554/ 2005**అను నెంబర్లు గల దస్తావేజులు మరియు వీటికి సంబందించిన లింకు దస్తావేజులు, మాఇంటి తాళములు గుత్తి, మరియు **5,000/-** రొక్కం గల పర్సు వున్న బ్యాగు పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్సుకు అందచేయవలసినదిగా కోరుచున్నాము. వారికి తగిన బహుమతి ఇవ్వగలవారము.

శ్రీమతి అంగటిపల్లి వెంకటరమణ భర్త ఎ.సి.వై.రెడ్డి
లింగం సింధూరి, తండ్రి శ్రీనివాస్
లింగం గీతిక రెడ్డి తండ్రి శ్రీనివాస్
30-9-55, బెస్తవీధి జె.పి.రోడ్డు, రాజమండ్రి
సెల్. 7013835393

పబ్లిక్ నోటీస్

బచ్చు వీర వెంకట అన్నపూర్ణ శేషారత్నం, భర్త సుబ్రమణ్య గుప్త, డోర్‌నెం.2-28, హాసన్‌బాద గ్రామం, రామచంద్రాపురం మండలం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపురస్తురాలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నాకు గిఫ్ట్ సెటిల్‌మెంట్ దస్తావేజు ది.01-09-2025, దస్తావేజు నెం. **3585/2025** రీత్యా డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రారులో చేరిన, హసన్‌బాద గ్రామపంచాయితీ ఏరియాకు చెందిన హసన్‌బాద గ్రామం **R.S.No.79/1,** లో 448చ॥గ స్థలము అందలి డోర్‌నెం.2-22 గల ఆర్.సి.సి. బిల్డింగ్ కలదు. దాని యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు **1) ఒరిజినల్ క్రయ అగ్రిమెంట్‌తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ది.07-12-2015, దస్తావేజు నెం.3130/2015,** ద్రాక్షరమ యస్.ఆర్.ఒ మరియు **2) ఒరిజినల్ క్రయ అగ్రిమెంతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.3130/2015, ది.17-12-2015కు ఒరిజినల్ రద్దు దస్తావేజు ది.13-08-2018, దస్తావేజు నెం.2759/2018** ద్రాక్షారామ యస్.ఆర్.ఒ ఈ రెండు ఒరిజినల్ దస్తావేజులు ఫోటో కాపీల నిమిత్తం నా ఇంటి నుంచి ద్రాక్షారామం వెళ్ళే దారి మధ్యలో **ది.30-08-2025న** పడిపోయినవి. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల అందచేయవలసినదిగా కోరుచున్నాను.

బచ్చు వీర వెంకట అన్నపూర్ణ శేషారత్నం
సెల్.9019667910

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 630 of 2024 in ARBITRATION CASE No.918 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ బ్రాంచ్ తరపున బ్రాంచ్ సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, తండ్రి: పోతురాజు, వయస్సు: 52 సం॥లు కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ **...డి.హెచ్.ఆర్**
మరియు
1. **చేకూరి వెంకట కృష్ణంరాజు,** తండ్రి: విజయ రామరాజు, వయస్సు: 51 సం॥రం॥లు, వ్యాపారం, డోర్ నెం.67-13-3, ఎల్.బి.నగర్, కాకినాడ- 533001, కాకినాడ జిల్లా-533006, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **పెనుమత్స ఎన్.వి.పి.వర్మ,** భర్త: సుబ్బరాజు, వయస్సు 50 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.: 70-3ఎ-2బి, 2వ వీధి, ఆర్.టి.సి. కాలనీ, కాకినాడ-533001, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ **...జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **15-09-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుత్రేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ అలీ వీధి, గాంధీనగర్,
ది.14-09-2025 కాకినాడ. సెల్: 94944 85234

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 632 of 2024 in ARBITRATION CASE No.933 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ **...డి.హెచ్.ఆర్**
మరియు
1. **M/s.** [illegible]
2. పెనుమత్స [illegible] 50 సం॥లు, ... 2వ వీధి, ... కాకినాడ ... **...జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **16-09-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుత్రేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ అలీ వీధి, గాంధీనగర్,
ది.14-09-2025 కాకినాడ. సెల్: 94944 85234

ప్రకటన
మహారాజ శ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నిడదవోలు వారి కోర్టులో
O.S.No: 5/2024
Between:
శ్రీ షేక్ షరీఫ్, తండ్రి : కాలామస్తాన్ వలి, ముస్లిం, పురుషుడు, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఎంప్లాయి, డి.నెం: 3-88-1, తాడిమళ్ళ గ్రామం, నిడదవోలు మం॥, తూ॥గో॥జిల్లా **...వాది**
VS
శ్రీ షేక్ ఫకీర్, తండ్రి : మీరా ముస్లిం, వయస్సు 39 సం॥లు, పురుషుడు, కేబుల్ నెట్ వర్క్, డి.నెం.: 5-88/16, మెంటాలమ్మ గుడి వద్ద, మెంటాలమ్మ నగర్, రేలంగి, ఇరగవరం మండలం, ప॥గో॥జిల్లా. **...ప్రతివాది**

పై నెంబరు గ్రంధములో వాదిగారు, ప్రతివాది అయిన మీపై ప్రోనోటు బాకీ పరిహారము నిమిత్తము పై కోర్టు వారి ఎదుట పై నెంబర్ దావా వేసియున్నారు. పై దావాలో మీకు కోర్టువారి ద్వారా మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ మీరు అందుకుని యుండలేదు. కాబట్టి మీరు ది.29-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములను తెలియజేసుకోవలెను. లేనియెడల ఈ దావా పరిహారము మీ పరోక్షమున తీర్మానము చేయుదురని శ్రీ కోర్టు వారి ఆదేశానుసారము మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
శ్రీ యస్.వి.వి.సూర్యనారాయణ B.Sc, B.L.
అడ్వకేట్, ఉనకరమిల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా,
సెల్ : 94409 33563, 87905 27745.
ప్రదేశం : నిడదవోలు, తేది : **13.09.2025**

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE : PEDDAPURAM
E.P. 17/2022 in I.A. 971/2017 in O.S. 166/2013
Between:
Kadali Lakshmi Kumari (Died) and 5 Others ...Decree Holder
and
Koppisetty Ravi Seshu Kumar and 3 Others ...Judgment Debtors
JDr's
1) Koppisetty Ravi Seshu Kumar, S/o. (Late) Prabhakara Rao, Aged 60 Years,D.No. 79-18-10, Omkar Street,Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.
2) Koppisetty Srinivasa rao, S/o. (Late) Prabhakara Rao, Aged 55 Years, D.No. 22-9-3, PVSN Enclave, Kambala Cheruvu, Korukonda Road, Veerabhadrapuram,Rajahmundry.
3) Koppisetty Venkat, S/o. (Late) Prabhakara Rao, Aged 50 years, D.No.79-18-10, Omkar Steet, Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.
4) Chitturi Padma, W/o. Krishna Rao, C/o. Koppisetty Ravi Seshu Kumar, Aged 53 years, D.No.79-18-10, Omkar Street,Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.

సదరు పై నెంబరు గ్రంథమున ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్థి వేలం నిమిత్తము మీ అభ్యంతరములు ఏమయినా ఉన్నవా అని తెలియగోరుతూ శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు (Sale Notice) సమన్లు జారీ చేయించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది.19-09-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై, మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Schedule: East Godavari District, Prathipadu Mandal, Prathipadu Sub-Registrar, Peddipalem Gram panchayat, Peddipalem Village, Zeriot Dry Land in S.No.77/2B and S.No.77/3B to an extent of Ac.3.70 cents and Ac.2.05 cents total extent of Ac.5.75 cents is within the following boundaries with easement rights: **East:** Land of Eegala Sathibabu. **South:** Puntha to some extent and land of Gantla Gangaraju to some extent. **West:** Irrigation Canal. **North:** Land of Kadali Vijay Kumar. within the above boundaries with all easementary rights, rights of ways, water ways etc.

// By Court Order //
KATTA BAHUDEVATA PRATAP KUMAR, BATHALA NARESH, Advocates
D.No. 9-11-23, Flat No. 4, R.K. Apartments, Nookalamma Temple Street, Gandhi Nagar
KAKINADA - 4. Cell: 98480 36321